# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి - 06 | సంచిక 220 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 07, జూలై 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 220 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 07, జూలై 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# స్ఫూర్తి మార్గం.. మాతృధర్మం



వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా చేపట్టిన మహోన్నత కార్యక్రమం

పిల్లల జీవితాలలో స్ఫూర్తి కార్యక్రమం ధైర్యాన్ని నింపుతుంది

పరిస్థితుల ప్రభావాన్ని ఎదిరించి నిలబడేలా చేస్తుంది

స్ఫూర్తి కార్యక్రమంతో సమాజంలో నూతన ఉత్తేజాన్ని నింపుతున్న కలెక్టర్ సత్య శారదా

ఆధునిక టెక్నాలజీని సైతం సాధారణంగా వాడుకోని ఫలితాలు రాబట్టాలి

జిల్లా స్థాయిలో కొనసాగుతున్న స్ఫూర్తి కార్యక్రమం రాష్ట్రమంతా పాకే అవకాశముంది

అద్భుతమైన ఆలోచనలకు బీజాలు వేస్తున్న "స్ఫూర్తి" కార్యక్రమం

విద్యార్థులకు చెడు మార్గాలను దూరం చేస్తుంది

స్థిరమైన విద్య శక్తికి నిదర్శనం స్ఫూర్తి మార్గం

ఉన్నత అధికారిని ఆలోచనలకు ఊహకందని స్పందన : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా నిలువబోతున్న స్ఫూర్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల "మాతృ" ధర్మాన్ని కొనసాగిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు.బడుగు బలహీన పేద వర్గాల బిడ్డల పట్ల కలెక్టర్ చూపిస్తున్న ప్రేమను రాగాలు భవిష్యత్ తరాన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లల అభివృద్ధికి సహాయపడగలవని అభివర్ణించారు.పిల్లల తల్లిదండ్రులు చూపిస్తున్న ఆధారాభిమానాలకు అదనంగా జిల్లా కలెక్టర్ చేపడుతున్న స్ఫూర్తి కార్యక్రమంతో పేద పిల్లల గుండెల్లో స్థిరస్థాయి ముద్రను వేసుకుంటున్నారన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో పిల్లలు చదువుకొనుటకు స్ఫూర్తి కార్యక్రమం ఉన్నత స్థాయిలో ఉపయోగపడగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.నేటి సమాజంలో కొనసాగుతున్న భయాందోళనలను రూపుమాపడం కోసం ఆధునిక టెక్నాలజీని అందుకోలేక వెనుకబడిపోతున్న పేద విద్యార్థులకు ధైర్యంగా నిలబడే సాహసాన్ని ఎలా అందిపుచ్చుకోవాలో స్ఫూర్తి కార్యక్రమం పిల్లల జీవితాల్లోచక్కని ధైర్యాన్ని నింపుతుందన్నారు.సమాజంలో 99 శాతం పిల్లలు 24 గంటలు ఫోన్లకు అలవాటు పడి ఆధునిక సామర్థ్యాన్ని బలపరచుకోవడంలో వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తుండగా పిల్లల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టడం కోసం "పక్షి "సాహసం లాంటి సినిమాలు విద్యార్థులకు చూపించి వాళ్లు స్వతహాగా ఏ విధంగా ధైర్యాన్ని నింపుకోవాలో, ఏ విధంగా భయాందోళనలను ఎదుర్కోవాలో స్ఫూర్తి కార్యక్రమం పిల్లలకు దోహదపడుతుందన్నారు. చదువులపై దృష్టి మార్గాలను పెంపొందించుకోవడంలో స్ఫూర్తి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సమాజంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు వీక్షిస్తూ వాటిని ఎదుర్కొని నిలబడేలాంటి " అచ్చీవర్స్ "ని తయారు చేస్తున్నామని

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఉద్యమ నేతకు 60ఏళ్లు

నేడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం

కష్టాల ఊబి నుండి జాతిని కాపాడుకున్న ఉద్యమకారుడు

ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్థాపనకు 31 వసంతాలు


తెలంగాణ ప్రాంతం నుండి జాతీయ ఉద్యమ నేతగా గుర్తింపు సాధించారు

నల్ల కండువా ఉద్యమాలకు నాంది పలికిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ

సుదీర్ఘ పోరాటాలకు సుప్రీంలాంటి నేత

డాక్టర్ బరిగెల శివ

2





## దలైలామాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు: మోడీ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దలైలామాకు తనతో పాటు 140 కోట్ల భారతీయులు తోడుగా ఉన్నారన్నారు. ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణకు దలైలామా శాశ్వత చిహ్నమని ప్రశంసించారు. దలైలామా సందేశం అని మతాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఆయనకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. దలైలామాకు అమెరికా కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపింది. ఐక్యత, శాంతి సందేశం ద్వారా దలైలామాకు ప్రజలను ప్రభావితం చేస్తున్నారని, టిబెటన్ల హక్కులు, స్వేచ్ఛను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొంది. టిబెటన్ల భాష, సంస్కృతి, మత వారసత్వాన్ని కాపాడేందుకు మద్దతిస్తామని, టిబెటన్ల మత నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛకు మద్దతిస్తామని స్పష్టం చేసింది. భారతదేశంలోని ధర్మశాలలోని సుక్లాఖాంగ్ టిబెటన్ బౌద్ధ సముదాయంలో తన 90వ పుట్టినరోజు వేడుకలను దలైలామా ఘనంగా జరుపుకున్నారు.






# స్పూర్తి మార్గం.. మాతృ ధర్మం

మొదటి పేజీ తరువాయి





కలెక్టర్ తెలపడంలో విద్యార్థుల భవిష్యత్తు దాగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవానికి రెండు నెలల ముందే ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా పుస్తకాలు,బ్యాగులు, స్కూల్ యూనిఫార్మ్స్ సిద్ధపరచిన విధానం న భూతో నా భవిష్యత్ అన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తుగా పసిగట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పాఠశాలల విద్యకు ప్రతిభ అనే కీర్తిని తెచ్చిపెట్టడంలో స్పూర్తి కార్యక్రమం స్పూర్తిదాయకంగా నిలుపుతున్నారన్నారు.ప్రభుత్వ విద్య అంటేనే చిన్నచూపు చూస్తున్న నేటి దినాల్లో ప్రభుత్వ విద్య ద్వారా ఉన్నతమైన మార్గాలను వెలుగులోనికి తీసుకురావడం కోసం ఉన్నతాధికారిని చేస్తున్న స్వచ్ఛమైన ప్రయత్నం సమాజానికి పేద పిల్లలకు మేలుకరంగా నిలవాలని ఆకాంక్షించారు.ఉన్నతమైన మార్గాలను ఎంచుకోవడంలో స్పూర్తి కార్యక్రమం దోహదపడగలదని కిదాభిచ్చారు.ప్రభుత్వ విద్యపై పిల్లలకు నమ్మకం పెంచేలా చక్కని ఆదర్శంగా నిలువబోతున్నందుకు స్పూర్తి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిగణించాలన్నారు.విద్య పోటీ ప్రపంచంలో కార్పోరేట్ విద్యకు ప్రభుత్వ విద్యకు మధ్య సాగుతున్న పోటీలలో కార్పొరేట్ విద్యా సంస్థలు ఉన్నతమైన స్థానంలో కొనసాగుతుండగా వాటన్నిటికీ భిన్నంగా ధీటైన మార్గాలను ఎంచుకుంటూ వాటిని దాటుకొని ముందుకెళా సాగాలో స్పూర్తి కార్యక్రమం నేర్పగలదన్నారు.విద్యార్థుల చిన్న వయసులోనే మానసిక ధైర్యానికి బలం చేకూరుస్తుందన్నారు.ప్రభుత్వ విద్యను చిన్న చూపు చూస్తున్నోళ్ళకు ఘాడమైన సవాల్ విసురుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం ప్రణాళిక మార్గాలను సిద్ధపరుస్తుందన్నారు.విద్యార్థి దశలోనే సత్ఫలితాలు రావాలంటే పరిస్థితుల ప్రభావాన్ని అధిగమించాలని సూచిస్తుండడంలో స్పూర్తి కార్యక్రమం ప్రత్యేకమన్నారు.ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న పిల్లలను ఆణిముత్యాల్లాగా తయారు చేయడం కోసమే స్పూర్తి కార్యక్రమం ఏర్పాటు చేయబడినట్లుగా కొనసాగించబడుతుందన్నారు. ప్రభుత్వ పెద్దల సహకారం స్పూర్తి కార్యక్రమానికి సహాయకరంగా మారాలన్నారు.పిల్లల ఎదుగుదలకు పిల్లల మానసిక ధ్రుడత్వానికి స్పూర్తి కార్యక్రమం మార్గదర్శకం కావాలని కోరారు.విద్యార్థుల వ్యక్తిగత విద్యాభివృద్ధి ప్రభుత్వానికి ప్రధాణమని తెలియజేయడంలో స్పూర్తి కార్యక్రమం ప్రధాన వరసలో నిలుస్తుందన్నారు.శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ స్పూర్తి మార్గాన్ని విద్యార్థుల జీవితాల్లో పెంపొందిస్తున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారధను ఇతర ప్రభుత్వ ఉన్నత అధికారులు జిల్లా యంత్రాంగం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.స్పూర్తి కార్యక్రమంతో పరీక్ష రాయబోతున్న పిల్లల ఫలితాలను బట్టి కార్యక్రమం అభివృద్ధి ఏ విధంగా కొనసాగించాలో ప్రణాళికలు సిద్ధపరుస్తామని కలెక్టర్ తెలియజేయడాన్ని పూర్తిగా సమర్థిస్తూ అడుగడుగున ప్రభుత్వ పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం స్పూర్తి కార్యక్రమం సహాయ పడాలని మనసారా ఆకాంక్షిస్తున్నానన్నారు.వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ఐపీఎస్ పేద ప్రజలకు పోలీస్ శాఖ ఉన్నతమైన స్థాయిలో పని చేయాలని,సహాయపడాలని ఏ విధంగా పరితపిస్తున్నారో అదేవిధంగా ఉమ్మడి జిల్లాలోని అందరూ ప్రధాన అధికారులు ఏకమై పేద విద్యార్థుల పట్ల పేద ప్రజల పట్ల పేద విద్యా పట్ల,పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వ ఉన్నత అధికారత్వాన్ని స్పూర్తి దాయకంగా, మార్గదాయకంగా నిలిపి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకులు చేయలేని సేవను ప్రభుత్వ ఉన్నత అధికారులుగా ఏ విధంగా చేసిన నిరూపించాలో చూపించాలని ఆ కోణంలో అధికారులంతా బాధ్యత యుతంగా ముందుకు సాగాలని తెలిపారు.రానున్న కాలంలో పేద ప్రజలకు సేవ చేయడం కోసం వరంగల్ జిల్లా ఆదర్శంగా నిలువాలని ఉన్నతాధికారుల సేవలను మనస్పూర్తిగా అభినందించారు.











# అన్నపూర్ణ కాలనీకి త్వరలో సిమెంట్ రోడ్డు

**కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**

**నాచారం (జై భీమ్ న్యూస్)**

కమ్యూనిటీ హాల్ నుండి ఠాగూర్ ఇంటి వరకు రోడ్డు చాలా అద్వాన్నంగా తయారైందని రాఘవేంద్ర నగర్ అన్న పూర్ణ కాలనీలలో అన్ని ప్రాంతాలలో సిమెంటు రోడ్లు వేయించారు కానీ మా వీధిలో మాత్రం రోడ్లు వేయడం లేదని స్థానిక బస్తీ వాసులు ఈరోజు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి కార్పోరేటర్ మాట్లాడుతూ మీ ప్రాంతంలో చిన్న వర్షం వచ్చిన ఇళ్లల్లోకి నీళ్లు వచ్చే పరిస్థితి ఉండే ముందుగా ఆ సమస్య పరిష్కారం కోసం చాలా ప్రయత్నం చేసి చివరకు రెండు అడుగుల వర్షపు నీటి పైప్లైన్ వేసి సమస్య పరిష్కరించడం జరిగింది అనం తరం సిమెంట్ రోడ్లు కూడా వేయడం జరిగింది. ఆ ప్రాంతంలో కేవలం ఈ ఒక్క రోడ్డు మాత్రమే వేయలేకపో యాము.ఈ రోడ్డు కోసం కూడా సుమారు 30 లక్షల రూపాయలు



ప్రతిపాదనలు పంపడం జరిగింది తొందర లోనే నిధులు మంజూరు చేయించి సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగేలా

# నాచారంలో శ్రీ సత్యభామ బిర్యాని సెంటర్

**ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి**



**నాచారం (జై భీమ్ న్యూస్)**

నాచారం ప్రధాన రహదారిపై క్రోమా డిజిటల్ ఎదురుగా నూతనంగా ప్రారంభించిన శ్రీ సత్యభామ బిర్యాని మొదటగా తానే బోనీ చేసి రుచి చూసి చాలా మంచి క్వాలిటీ బిర్యానీ ఉందని కితాబు ఇవ్వడం జరిగింది. ఈరోజు ఇచ్చినటు వంటి క్వాలిటీ భోజనం ప్రతిరోజు ఇచ్చేలా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు నాచారం డివిజన్ పుర ప్రముఖులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమ నేతకు 60ఏళ్లు

**నేడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం**

**కష్టాల ఊబి నుండి జాతిని కాపాడుకున్న ఉద్యమకారుడు**

**ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్థాపనకు 31 వసంతాలు**

**తెలంగాణ ప్రాంతం నుండి జాతీయ ఉద్యమ నేతగా గుర్తింపు సాధించారు**

**నల్ల కండువా ఉద్యమాలకు నాంది పలికిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ**

**సుదీర్ఘ పోరాటాలకు సుప్రీంలాంటి నేత**

**డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ వ్యాప్తంగా జాతీయ స్థాయి ఉద్యమాలు తలపింపజేసిన ఉద్యమ నేతలలో ప్రప్రదములు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేడు తన 60వ జన్మదినాన్ని జాతి ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారని డాక్టర్ బరిగెల శివ అత్యానందాన్ని వ్యక్తపరిచారు.అదే సందర్భంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిర్మాణం దాల్చి 31సంవత్సరాలు అవుతుందన్నారు.ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసిన నేతగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జాతీయ స్థాయి ఉద్యమాలను ప్రభావితం చేశారన్నారు ఎస్సీ వర్గీకరణ సాధించడంలో ఎంకేఎం కనపరిచిన ఉద్యమ పోరాట స్పూర్తి భారతదేశంలో ఉన్నతమైన మైలురాయిని చేరువైనాయన్నారు.ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమాలను కొనసాగించినందునె జాతీయస్థాయి అవార్డులను అందుకున్నారన్నారు.దేశం నలుమూలల అణగారిన వర్గాల ఉద్యమాన్ని వ్యాపింపజేసిన మహా ఉద్యమనేత మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని మనసారా అభినందించారు.జాతి హక్కుల కోసం 30 సంవత్సరాలు పోరాడి ఆనంద భాష్పాలతో కూడిన విజయ ఫలితాలను జాతి ప్రజలకు అంకితం చేసేంతవరకు ఒంటరివాడుగా తన పోరాటపటిమను కనపరచిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ రానున్న కాలంలో అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించబోతున్నారని మనస్పూర్తిగా ఆకాంక్షించారు.జాతి ప్రజల అభివృద్ధి ఊపిరిగా భావిస్తూ జీవిస్తున్న పద్మశ్రీ మందకృష్ణ జీవిత చరిత్రను పుస్తక రూపంలో రచించాలన్నారు.

# మల్లన్న ఆలయంలో తొలి ఏకాదశి పూజలు



**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం పూజారులు కొత్త నీటి (అఖేరు నది నుండి)ని స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు.ఒంటిమామిడిపల్లి, చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు బిందెలతో నీళ్లను తీసుకొచ్చి వర్షాలు కురవాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని శ్రీ స్వామివారికి ఘటాభిషేకం నిర్వహించడం జరిగినది మరియు దేవాలయ ఆవరణలోని శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయం నందు అమ్మవారిని శాకాంబరిగా వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ అయినవోలు మధుకర్ శర్మ వేద పారాయణదారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి, అర్చకులు నందనం భానుప్రసాద్ శర్మ నందన మధు శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ, మడికొండ దేవేందర్ మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా - మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు (%ఝితీనెవ్ ×అఎఖు%) అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి - (జెనిటికల్లి మాడిఫైడ్ -జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు%-%) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

## సనాతన ధర్మం అంటే ఇప్పటికీ పూర్తిగా తెలియదు ?

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్




జై భీమ్ డెస్క్ (హైదరాబాద్)

ఈ దేశంలో ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అస్సలు తెలియదు కానీ సనాతన ధర్మం అంటే ఏమిటో నేను వివరించే ప్రయత్నం చేస్తాను.మీరు వింటారా అయితే ఈ మెసేజ్ ఫాలో అవ్వండి.

1.సనాతన ధర్మం అంటరానితనం అని మీకు తెలుసా

2. సనాతన ధర్మం పేరిట కట్టుబానిసలుగా వెట్టి చాకిరి చేయించేవారు అని మీకు తెలుసా

3. సనాతన ధర్మం పేరిట ఊరికి దూరంగా వెలివేసారని మీకు తెలుసా

4. సనాతన ధర్మం పేరిట ఒంటిమీద బట్ట కూడా లేకుండా చేశారని మీకు తెలుసా

5. సనాతన ధర్మం పేరిట తినటానికి తిండి లేకుండా చనిపోయిన మృత కళేబారాలను తిని బ్రతకవలసి వచ్చిందని మీకు తెలుసా

6.సనాతన ధర్మం పేరిట స్త్రీ ల ను వివక్షకు గురిచేసిందని మీకు తెలుసా

7. సనాతన ధర్మం పేరిట బాల్య వివాహాలను జరిపించింది ప్రోత్సహించింది అని మీకు తెలుసా

8. సనాతన ధర్మం పేరిట భర్త చనిపోతే భార్యను కూడా భర్త చితిమంటలో వేసి తగలబెట్టే వారని మీకు తెలుసా

9. సనాతన ధర్మం పేరిట శూద్రుడు చదవకూడదని, చదివితే నాలుక కోస్తారని? చదువు వింటే చెవిలో సీసం పోసే వారిని మీకు తెలుసా

10. సనాతన ధర్మం పేరిట శూద్రునికి భూమి కానీ, ఆస్తిపాస్తులు కానీ ఉండకూడదని కట్టు బానిస గాని జీవించాలని నీకు తెలుసా

11.. దేవదాసి వ్యవస్థను పెట్టి ప్రోత్సహించింది సనాతన ధర్మం అని మీకు తెలుసా

12. సనాతన ధర్మ పేరిట సముద్ర యానం నీవు చేయకూడదని నీకు తెలుసా

13. సనాతన ధర్మ పేరిట కులాలను బట్టి శిక్షలు అమలు చేసేవారిని మీకు తెలుసా

14. సనాతన ధర్మం పేరిట కులాలను బట్టి పురేహితులు ఇప్పటికీ మంత్రాలు చదువుతున్నది నిజం కాదా

15. సనాతన ధర్మం ప్రకారం చావుల్లో కూడా కులాల పేరిట పురోహితులు సాంగ్యాలు నిర్వహించడం నిజం కాదా ఇలా చెప్పుకుంటా పోతే గంటలు సాలవు రండి తెలుసుకుందాం! చర్చించుకుందాం!!సనాతన ధర్మం అంతు చూద్దాం!!!

సనాతన ధర్మంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే చాతుర్వర్ణాలు ఉన్నాయి.

ఈ చాతుర్వర్ణ వ్యవస్థలో

1. బ్రాహ్మణులు జ్ఞాన సముపార్జన,శాస్త్రబోధన, మతవిధులను నిర్వర్తంచడం.

2. క్షత్రియుడు ఆయుధాలు ధరించి పరిపాలించడం,

3. వైశ్యుడు వ్యవసాయం,వ్యాపారం చేయడం

4. శూద్రుడు పైమూడు వర్ణాలకు సేవ విధిగా చేయాలి.

ఇది శ్రమ విభజన వ్యవస్థగా కొందరికి అనిపిస్తుంది. కాని ఈ వ్యవస్థలో శూద్రుడికి ఆస్తి హక్కు, వేదజ్ఞానం, ఉద్యోగం, వ్యాపారం, వ్యసాయం అన్నీ తిరస్కరించబడ్డాయి. కేవలం దాసుడుగా పై మూడు వర్ణాలకు సేవలు చేసి పొట్ట నింపుకోవాలి. ఆ విధంగా సేవలు చేసిన వానికే స్వర్గప్రాప్తి లభిస్తుందని బ్రాహ్మణులు శాస్త్రాలలో పేర్కొన్నారు. ఈ సనాతనధర్మం, వర్ణవ్యవస్థ శూద్రుల పాలిట శాపాలుగా ఎలా పరిణమించాయో ఇంకా కొన్ని ఉదాహరణలు.

1. పై మూడు వర్ణాల పురుషులు శూద్రవర్ణం స్త్రీలను లైంగికంగా అనుభవించవచ్చు, పెళ్ళాడవచ్చు. అయితే పై వర్ణాల స్త్రీలతో లైంగిక సంబంధం గల శూద్ర పురుషుడి నేరం చేసిన అవయవాన్ని ఖండించాలి లేదా అతడికి మరణశిక్ష విధించాలి.

(మనుధర్మశాస్త్రం 8: 374)

2. బ్రాహ్మణుడు కేవలం బ్రాహ్మణ కులంలో పుట్టిన కారణంగానే ధర్మ నిర్ణయం చేయగలడు. కానీ శూద్రులు ఎంత పాండిత్యం సంపాదించుకున్నా ఆ స్థానం చేరుకోలేడు.

(మనుధర్మశాస్త్రం 8:20)

3. ఏ రాజు యొక్క రాజ్యంలో శూద్రులు ధర్మ నిర్ణయం చేస్తారో ఆ రాజ్యం ఊబిలో పడిన ఆవు వలే కుంగిపోతోంది.

(మనుధర్మశాస్త్రం 8:21)

4. ఏ శూద్రుడైనా గర్వంతో ధర్మాన్ని ప్రవచించినా, విన్నా అతని నోటిలో, చెవులలో మసలుతున్న నూనె పోయించబడుతుంది.

(మనుధర్మశాస్త్రం 8: 272)

5. శూద్రులకు విద్య గరిపిన బ్రాహ్మణులు, శూద్రుల వద్ద విద్యాభ్యాసం చేసిన బ్రాహ్మణులు శ్రాద్ధ కర్మల నిర్వహణకు అనర్హుడు.

(మనుధర్మశాస్త్రం 3:156)

6. శూద్రుని సమక్షంలో వేదాలను పఠించరాదు.

(మనుధర్మశాస్త్రం 4:99)

7. శూద్రుడు ఆస్తులు సంపాదించే శక్తి ఉన్నప్పటికీ, అతడు తన అవసరాలకు మించిన సొత్తును కలిగి ఉండరాదు. అలా సంపాదించి ధనాన్ని కూడబెట్టడం జరిగితే అతడు అహంకార పూరితుడై బ్రాహ్మణులను లక్ష్యపెట్టక పోవచ్చును.

(మనుధర్మశాస్త్రం 10:129)

8. బ్రాహ్మణుడు తన జీవనానికి ఎలాంటి లోపం ఏర్పడినా సందేహించకుండా శూద్రుని వస్తు, సంపదలను స్వాధీనం చేసుకోవచ్చు.

(మనుధర్మశాస్త్రం 8:417)

9. భగవంతుడు ఆదేశించినట్టుగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య జాతులను సేవించడమే శూద్రుల వృత్తి

(మనుధర్మశాస్త్రం 1:9)

10. బ్రాహ్మణులకు సేవకులుగా ఉండడమే శూద్రులకు తగిన వృత్తి. మరీ పని కూడా దీనికి సాటిరాదు.

(మనుధర్మశాస్త్రం 10:123)

11. బ్రాహ్మణుడు జీతం భత్యాలతో నిమిత్తం లేకుండా శూద్రులతో సేవలు చేయించుకోవాలి. ఎందుకంటే బ్రాహ్మణులకు బానిసలుగా ఉండడానికే భగవంతుడు శూద్రులను సృష్టించాడు.

(మనుధర్మశాస్త్రం 8:413)

12. ఎవరైనా శూద్రుడు ద్విజుణ్ణి (పైమూడు వర్ణాలను) దూషించినట్లయితే ఆ శూద్రుని నాలుక కత్తిరించబడుతుంది. ఎందుకంటే శూద్రులు అతి తక్కువ జాతి వారు కనుక.

(మనుధర్మశాస్త్రం 8:270)

13. ద్విజుల (పై మూడు వర్ణాల) యొక్క పేర్లు, కులాలను తిరస్కరిస్తూ ప్రస్తావించిన శూద్రుల నోటిలో పది వేళ్ల పొడవు గల ఇనుప మేకును ఎర్రగా కాల్చి దూర్చాలి.

(మనుధర్మశాస్త్రం 8:271)

14. బ్రాహ్మణుని పేరు సంతోషాన్ని గుర్తుకు తెచ్చేదిగా, క్షత్రియుల పేర్లు రక్షణకు మారు పేరుగా, వైశ్యుల పేర్లు వృద్ధిని చూపేదిగా ఉండాలి. శూద్రుల పేరు సేవక వృత్తిని చూపునట్లు ఉండాలి.

(మనుధర్మశాస్త్రం 2:32)

15. బ్రాహ్మణుల ఇంటిపేరు శుభప్రదమైనదిగా, క్షత్రియుల ఇంటిపేరు శక్తిని చూపేదిగా, వైశ్యుల ఇంటిపేరు ధన సంపత్తిని సూచించేదిగా ఉండాలి. శూద్రుల ఇంటిపేరు హేయమైనదిగా ఉండాలి.

(మనుధర్మశాస్త్రం 2:31)

సనాతనధర్మంలో - యజ్ఞయాగాలు

పూర్వం గోబలి లేని యజ్ఞయాగాలు ఉండేవి కావు. సువిశాలమైన యజ్ఞశాలలు నిర్మించి పురోహితుల మంత్రధ్వానాల మధ్య గోవధతో పాటు అనేక జంతుబలులు జరిగేవి. యజ్ఞంలో పాలు, ధాన్యాలు, నెయ్యి, మాంసం, సోమరసం దేవతలకు నైవేద్యంగా నివేదన చేసిన తరువాత వేదబ్రాహ్మణులు సోమరసాన్నిమత్తుగా త్రాగి, బలిచ్చిన గోమాంసం భుజించేవారు. అందుకు సాక్ష్యం వారు నమ్మిన గ్రంథాల్లోనే రాయబడింది. ఇవే ఋజువులు.

1 - " అథో అన్నం వాయ్ గోవా" "వాస్తావానికి గోవు మన ఆహారం ". (ఐతేరియ బ్రాహ్మణ్యం: - 111.9.8 )

2 - " మాంసం లేకుండా మధువును తీసుకోవడం సాధ్యం కాదు "(అశ్వలాయన గృహ్య సూత్రం: 1-4)

3 - "పండితుడు , ప్రసిద్ధుడు , సామాజికుడు , శ్రోతలున్న వక్త , వేదపాటి , దీర్ఘాయుష్మంతుడు అగు పుత్రున్ని కనాలన్న కోరికగల తల్లి, ఆబోతు లేదా ఎద్దు మాంసం నేతితో వండుకొని తినవలయును."

(బృహదారణ్యకం)

4 %-% వయస్సులో వున్న దూడ మాంసం కానీ , లేదా ముదురు వయస్సులో వున్న ఎద్దు మాంసం కానీ భుజించాలి " (శంకారాచార్యులు)

5 "నా శరీరం మాంసమై ఉన్నంత వరకు నేను లేత ఆవు మాంసం తింటాను ". - (యజ్ఞావల్కుడు - శతపద బ్రాహ్మణం)

6- భరద్వాజుడు ఒక అవుదూడను వధించి రాముడిని బోజనానికి ఆహ్వానించాడు (రామాయణం)

7- ఎన్ని యజ్ఞాలు, యాగాలు చేసినా మాంసం తిననివాడు రాబోయే ఇరవై జన్మలు జంతువుగానే పుడతాడు. (మనుధర్మ శాస్త్రం - 35వ సూక్తం)

8 ఇంట్లో ఎద్దు మాంసం తినొచ్చు , పాలు ఇచ్చే ఆవులను దూడలను బలి ఇవ్వచ్చు కానీ కటిక వానికి అమ్మకుడదు. (కౌటిల్యుని అర్ధ శాస్త్రం)


9 ఉత్తర క్రియలలో (దశదిన కర్మ లో) భాగంగా ఆవునో , ఎద్దునో వధించి బ్రాహ్మణులకు విందు ఇచ్చేవారు. (రుగ్వేదం 10, 14 -1)

10 రంతి దేవుని వంట గదిలో ఆవును వధించి ధాన్యంతో పాటు మాంసం వడ్డించేవారు (అధర్వణ వేదం - 11.2 , 4)

11 ఇంద్రునికి, శివునికి గోవులు బలివ్వాలి ,గర్భిని స్త్రీలు ఎర్ర ఆవు మాంసం తింటే పండంటి బిడ్డకు జన్మనిస్తారు. (యాజ్ఞవల్క స్మృతి)

## తెలంగాణలో 3 రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో రెండు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ధ్యేయం

**అర్హుల ఎంపికలో పారదర్శకత ఉండాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే**
**పట్టణంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు ఆదివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ (రాం నగర్)ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి)చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు. అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు. పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న వరంగల్ నియోజవర్గంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు. పసలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని విద్యారంగంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నూతన విద్యావిధానం అమల్లోకి తీసుకురావాలని 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తే వ్యతిరేకిస్తున్న



నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే కోరారు. దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజవకర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, బాలు నాయక్, రాములు, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్, వీరు, సాయి మరియు కాలనీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో ట్రావెల్ వాట్సాప్ ద్వారా మెట్రో టికెట్ ఎలా బుక్ చేయాలి

**స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ ఇదే..**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఈ డిజిటల్ ప్రపంచంలో మెట్రో ప్రయాణం మరింత సులువైపోయింది. ఇప్పుడు టికెట్ తీసుకోవడానికి లాంగ్ క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదు. కేవలం వాట్సాప్ ద్వారా మెట్రో టికెట్‌ను సులభంగా బుక్ చేసుకోవచ్చు. హైదరాబాద్ మెట్రోతో పాటు, మరికొన్ని నగరాల్లో కూడా ఈ సదుపాయం ఇప్పటికే ప్రారంభమైంది. దీనివల్ల నిమిషాల్లోనే మీ మొబైల్ నుంచే టికెట్ తీసుకోవచ్చు. వాట్సాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకునే పూర్తి ప్రక్రియ ఏంటో వివరంగా తెలుసుకుందాం. ఇది ఒక డిజిటల్ సర్వీస్. ఇందులో మీరు వాట్సాప్ ద్వారా చాట్‌బాట్‌కు మెసేజ్ పంపి, మెట్రో టికెట్‌ను బుక్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్, సేఫ్. ఇందుకోసం మొబైల్‌లో వాట్సాప్ ఇన్‌స్టాల్ అయి, యాక్టివ్‌గా ఉండాలి. ఇంటర్నెట్ కనెక్షన్ తప్పనిసరి. ఫోన్‌లో చెల్లింపుల కోసం యూపిఐ లేదా డెబిట్ కార్డు వంటి ఆప్షన్లు ఉండాలి.

వాట్సాప్ ద్వారా మెట్రో టికెట్ ఎలా బుక్ చేయాలి

స్టెప్ 1: నంబర్‌ను సేవ్ చేసుకోండి

మొదటగా, మీ స్మార్ట్‌ఫోన్‌లో హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ వాట్సాప్ నంబర్ ?091 8341146468?ను సేవ్ చేసుకోండి. మీరు వేరే నగరంలో ఉంటే, ఆ నగరం మెట్రో సర్వీస్ అధికారిక వాట్సాప్ నంబర్‌ను వారి వెబ్‌సైట్‌లో చెక్ చేసి సేవ్ చేసుకోండి.




స్టెప్ 2: చాట్‌బాట్‌కు మెసేజ్ చేయండి

ఆ తర్వాత, వాట్సాప్ ఓపెన్ చేసి, మీరు సేవ్ చేసుకున్న ఆ నంబర్‌కు "హాయ్" అని గానీ, లేదా "టికెట్" అని గానీ టైప్ చేసి పంపండి.

స్టెప్ 3: ట్రావెల్ డీటెయిల్స్ పంపాలి

ఇప్పుడు చాట్‌బాట్ మీకు కొన్ని ఆప్షన్లను అందిస్తుంది. వాటిలో మీరు మీ ట్రావెల్ డీటెయిల్స్ అందించాలి. "ఫ్రమ్ స్టేషన్": మీరు ఎక్కడి నుంచి ప్రయాణం మొదలుపెట్టాలనుకుంటున్నారు?. "టూ స్టేషన్": మీరు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారు?.. మీ ప్రయాణ తేదీ, సమయాన్ని సెలక్ట్ చేసుకోవాలి. మీరు ఎంత మందికి టికెట్లు బుక్ చేయాలనుకుంటున్నారో ఆ నంబర్ ఎంటర్ చేయాలి.

స్టెప్ 4: పేమెంట్ చేయాలి

మీరు వివరాలు పూర్తి చేసిన తర్వాత, మీకు పేమెంట్ ఆప్షన్లు కనిపిస్తాయి. యూపిఐ, డెబిట్,క్రెడిట్ కార్డ్ వంటి వాటిలో పేమెంట్ చేయాలి

స్టెప్ 5: క్యూఆర్ కోడ్ టికెట్ పొందండి

పేమెంట్ సక్సెస్ అయిన తర్వాత ఒక క్యూఆర్ కోడ్ ఉన్న టికెట్ వాట్సాప్ చాట్‌లో వస్తుంది. ఈ క్యూఆర్ కోడ్‌ను మెట్రో స్టేషన్ ఎంట్రీ గేట్ వద్ద స్కాన్ చేసి, మీ ప్రయాణాన్ని ప్రారంభించవచ్చు.

# శ్రీ భద్రకాళి అమ్మవారు మనా - నీలపతాకా భక్తులకు దర్శనం





**ఆలయ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈఓ శేషు భారతితో పాటు ధర్మకర్తలు**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదకొండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం. 05-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "మనా" గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని "నీలపతాకా" నిత్యగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన కాళీ సవర్యా క్రమంలో ఏకాదశికి అధిదేవత ఘనా. ఈ ఘనా అమ్మవారు మేఘాలను రంజింపజేసి వర్షింపజేస్తుంది. ఈమెనే అమృతవర్షిణి అనికూడా అంటారు. సకాలంలో వర్షాలు పడటానికి అతివృష్టి, అనావృష్టి లేకుండా సువృష్టి కలిగి సుభిక్షమవడానికి ఈమె అనుగ్రహం ప్రధానంగా కావాలి నీలపతాకా అమ్మవారు వర్షాలను అడ్డుకునే అసురీ శక్తులను ధ్వంసం చేస్తుంది. ఈమె నీలవర్ణము కలిగిన పతాకమును కలిగియుంటుంది. ఆ పతాకమును చూచిన వెంటనే వర్షాలను ఆటంకపరిచే శక్తులు దూరంగా పారిపోతాయి. కాబట్టి నీలపతాకా అమ్మవారిని ప్రజలు బాగా ఆరాధిస్తారు. ఆదివారం తొలి ఏకాదశి కావడంతో భక్తులు దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చారు. ఆదివారం నుండి విష్ణుమూర్తి పాలకడలిలో శేష పాన్పుపై నాలుగు నెలల పాటు నిద్రిస్తాడు. ఈ సమయంలో విష్ణుమూర్తి సోదరియైన జగన్మాత ఈ నాలుగు నెలలు విష్ణుమూర్తి యొక్క పరిపాలనా బాధ్యతలు నెరవేరుస్తూ ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుంది. అందుకే ఈ నాలుగు నెలల ఆస్తికులు జగన్మాత పరివారాన్ని అనగా గణపతిని, శంకరుడిని, అమ్మవారిని ఇతోధికంగా ఆరాధిస్తారు. ఈ నాలుగు నెలలు ఎక్కడ చూసినా భగవదారాధన ఎక్కువగా ఉంటుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన ఆశేష భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈఓ శేషుభారతిలు పర్యవేక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**షాద్ నగర్ రాఘవేంద్ర ఐటీఐ కాలేజ్ సమీపంలో విషాదం**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



షాద్నగర్ శివారులోని కొత్తపేట రహదారిలో ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాఘవేంద్ర ఐటీఐ కాలేజ్ సమీపంలో ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే... ఓ ద్విచక్ర వాహనంపై వచ్చిన యువకుడు అదుపు తప్పి ఎదురుగా వెళ్తున్న కారును ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో డీసిఎం టైర్ల కింద పడినట్టు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో యువకుడు తల భాగానికి తీవ్ర గాయాలవడంతో స్పాట్‌లోనే మృతి చెందినట్లు ప్రత్యక్షదారులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు . మృతుని వివరాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎన్ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదచాయలు అలముకున్నాయి. రద్దీ సమయంలో వేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలంటూ పోలీసులు సూచిస్తున్నారు.

# దళితులకు ఇంటి పత్రాలు ఇవ్వాలని మానవిపత్రం సమర్పించిన కన్నల్లి కృష్ణప్ప



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

దళితులకు ఇంటి పత్రాలు ఇవ్వాలని మానవిపత్రం బెంగళూరు అదనపు జిల్లా కలెక్టరు కు కర్ణాటక సామరస్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప సమర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఆశ్రయ యోజన కింద బెంగళూరు గ్రామమంతా జిల్లా అనేకల్ తాలూకాలోని యామరే గ్రామ పంచాయతీ పరిధిలోని యామరే గ్రామంలోని సర్వే నంబర్ 195లో 5 ఎకరాల 12 గుంట్ల భూమిని మంజూరు చేశారు. మరియు ఈ ప్రాజెక్టులో ప్రతిపాదించబడిన బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం వదిలివేయబడింది మరియు సర్వే స్కెచ్. లేఅవుట్ మ్యాప్ మరియు అంచనా జాబితాను సిద్ధం చేయాలి. తదనుగుణంగా లేఅవుట్‌ను అభివృద్ధి చేయండి మరియు లబ్ధిదారులకు హక్కులను మంజూరు చేయాలని అభ్యర్థించారు. జిల్లా కలెక్టర్ ఆశ్రయ యోజన కింద భూమిలేని వారికి సూచించబడిన భూమిని కేటాయించడాన్ని మంజూరు చేశారు. దీని ప్రకారం, పేర్కొన్న ప్రాజెక్టులో బహుళ అంతస్తుల భవనాల ప్రతిపాదనను వదిలివేసి, ప్లాట్ల లబ్ధిదారులకు విడిగా హక్కులను జారీ చేయాలని అభ్యర్థించారు. అలాగే ఆశ్రయ యోజన కింద యామరే గ్రామ పంచాయతీలోని అనేకల్ తాలూకాలోని యామరే గ్రామంలోని సర్వే నంబర్ 88లో 5 ఎకరాల భూమిని మంజూరు చేశారు మరియు ఈ ప్రాజెక్టులో ప్రతిపాదించబడిన బహుళ అంతస్తుల భవనాల నిర్మించవద్దు, సర్వే స్కెచ్, లేఅవుట్ మ్యాప్ మరియు అంచనాను సిద్ధం చేయాలి, తదనుగుణంగా లేఅవుట్‌ను అభివృద్ధి చేయాలి మరియు లబ్ధిదారులకు హక్కులు ఇవ్వాలి. మీరు, జిల్లా కలెక్టర్, ఆశ్రయ పథకం కింద భూమిలేని వారికి సూచించబడిన భూమిని కేటాయించడాన్ని మంజూరు చేయడం మంచిది. పథకంలో బహుళ అంతస్తుల భవనాల ప్రతిపాదనను వదిలివేసి, ప్లాట్ల లబ్ధిదారులకు విడిగా టైటిల్ డీడ్‌లను జారీ చేయాలని మేము ఇందుమూలంగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. సంబంధిత పత్రాలు మీ పరిశీలన కోసం జతచేయబడ్డాయి అని వినతి పత్రం సమర్పించిన తర్వాత ఆయన విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమా సంఘటన మహాకూటమి రాష్ట్ర అధ్యక్షుడు కే మరియప్ప, గంగన్న మరి మరియు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా (నెల్లికుదురు) జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్ రావుని రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రామచందర్ రావుకి కొత్త బాధ్యతలపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎబివిపి యువ నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నాలుగు దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లుతూ గొప్ప నాయకుడిగా ఎదిగిన రామచందర్ రావు గారు, బీజేపీని మరింత బలపరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయడం ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని, పరస్పర గౌరవం సమాజంలో సామాజిక సమరసతకు బలాన్నిస్తుందనీ అనిల్ కుమార్ తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడాలి

**మేకల దాసు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి**

**నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడాలి**

**మేకల దాసు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి**

**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**



కొండు బానేష్ ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ప్రజా సంఘాల సమావేశంలో జులై 9న జరుగు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది ఈ జాతీయ సమ్మె17. ఆత్య అవసర డిమాండ్లను లేవనెత్తింది. వీటితోపాటు. ఆయా రంగాలలోని యూనియన్లకు తమ నిర్దష్ట డిమాండ్లను జోడించే అవకాశం కల్పించింది మొదట ముఖ్యమైన డిమాండ్స్ కార్మిక కోడ్ లను రద్దు చేయడం 2014 నుండి మోడీ ప్రభుత్వం నిరంతరం ప్రయాణిస్తూ న్న విషయం దేశంలో ఉన్న కార్మిక చట్టాలను పూర్తిగా సవరించింది వాటిని కేవలం నాలుగుకు తగ్గించడం 29 కేంద్ర చట్టాలను వందలాది రాష్ట్ర చట్టాలు ఉన్న ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నలుగు నాలుగు కు తగ్గించడం కార్మిక చట్టాన్ని అంతిమంగా కార్మికులను రక్షించడానికి రూపొందించబడ్డాయి దీనిని తీసుకోకుండా ఉన్న కట్టాలను పూర్తిగా రద్దు చేయడం ద్వారా పని ప్రదేశంలో కార్మికుల రక్షణ. గేవ. వేతన పరిస్థితులను పరంగా ప్రస్తుత పరిస్థితులు మోడీ సర్కారు దెబ్బతీయ బోతున్నది. నేడే మన దేశంలో కార్మికులను భావిస్తున్న హక్కులు కార్మిక చట్టాలపై ఉన్నాయి. ఆ చట్టాల సారాంశం కార్మికుల రక్షణ. ఈ చట్టాలు వారిని ఒకచోట చేర్చి ముందుకు నడిపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది అత్యంత ముఖ్యమైన విషయం వారి సమిష్టిగా భేరసారాలు చేయడానికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తారు. అయితే కార్మిక యూనియన్ సంస్థలను సమిష్టి బేరాసరాలను బలహీన పరచేయాలని చూస్తుంది మోడీ ప్రభుత్వం దీనిని దింపి కొట్టడం కార్మికుల ముందున్న కర్తవ్యం.

ఇవీ సమ్మె డిమాండ్స్.

(1) కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.

(2) కనీస వేతనం నెలకు రూపాయలు 26000 చెల్లించాలి.

కాంట్రాక్ట్ కార్మికులను. స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి.

(3) ఉపాధి ని అవుట్ సోర్సింగ్ చేయడం. పరిమిత కాలా ఉపాధిని తీసుకు రావడం ఆమోద యోగ్యం కాదు. అన్ని రకరకాల కాంట్రాక్ట్ కార్మికులను సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.

(4) ఇ. పి. ఎఫ్ పెన్షన్ కనీసం రూపాయలు 10000. చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్స్ మత్స్య కారులు గృహ కార్మికులు. అతిధి కార్మికులు. స్కీం వర్కర్లు. పోర్టర్లు. దుకాణదారులు. మోటర్ కార్మికులు. నిర్మాణ కార్మికులు. భద్రత కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం. పెన్షన్ ఉండేలా చూడాలి.

(5) ఎన్.పి.ఎస్. యుపిఎస్. నీ రద్దు చేసి పాత కట్టబద్ధమైన పెన్షన్లు పునరుద్ధరించాలి.

(6) పిఎఫ్. బోనస్ పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి.

(7) దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లో పు ట్రేడ్ యూనియన్ ను నమోదు చేసుకోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐఎల్ఒ కన్వెన్షన్ లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి.

(8) ద్రొ వ్యొ ల్బ నాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు మందులు. వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి. వంట గ్యాస్. పెట్రోలియం. ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి.

ప్రజా పంపిణీ వ్యవస్థను సర్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి.

(9) ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల. అమ్మకాన్ని నిలిపివేయాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు ఇతర గనుల నుండి ఇచ్చేలా లాభాలు 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం. ముఖ్యంగా రైతులు. గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి.

(10) ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామి నాథన్ సిఫార్సు ప్రకారం (సి2ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి విత్తనాలు. ఎరువులు. విద్యుత్తు పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల భీమను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రా త్మ క పోరాటం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలను ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి.

(11) విద్యుత్ సవరణ చట్టం 2002 ని రద్దు చేయాలి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి.

(12) ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి. సంవత్సరానికి ?2 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూపాయలు 600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి.

(13) అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ తాగునీరు. పరిశార్యం. గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్య విధానాన్ని ఉపసంహరించుకోవాలి.

(14) అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్ఆర్ఎ) కఠినంగా అమలు చేయాలి జీవ వైవిధ్య చట్టం. 2023–అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపయోగించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి ప్రభుత్వానికి అధికారులను కట్టబెట్టి సవరణ లన్నింటిని తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి.

(15) భవన నిర్మాణ కార్మికులు. స్కీమ్ వర్కర్లను ఐఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఇస్రా పోర్టల్ లోని నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య భీమా ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పని వారికి ఐ. ఎల్. ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రత కల్పించేలా చట్టం రూపొందించాలి.

(16) బిలియానిర్లపై పన్ను ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బును సేకరించాలి.

(17) భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ. సంస్కృతిక బహుళత్వం. భాష. సమానత్వం వంటి వాటిని దెబ్బతీసే. దేశ సమాఖ్య వ్యవస్థను బలహీన పరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలి. భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన సమ్మెలో ఇది అతి పెద్ద సమ్మె ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలి. మోడీ ప్రభుత్వానికి బలమైన హెచ్చరిక కావాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో

భయ్యా మొగిలి ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు సాలి గామ సంతోష్ మండల కార్యదర్శి

నరాల ప్రహ్లాద్, మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, మండల సహాయ కార్యదర్శి వాసాల నాగరాజు, మండల ఆర్గనైజ్ సెక్రటరీ పట్టి శంకర్, మండల కోశాధికారి.

కామెరా మల్లయ్య మాజీ ఎంపీపీ

మెట్టుపల్లి ధర్మయ్య, సిపిఐ రేచీని గ్రామ కార్యదర్శి కామెరా దుర్గయ్య, కిష్టంపేట సిపిఐ గ్రామ కార్యదర్శి దాసరి లక్ష్మి, తంగళ్ళపల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి ఎలిగేటి భీమేష్, బోయపల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి కొండు సాయి కుమార్, చంద్ర పల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి ఎర్ర మనోజ్, తాండూర్ గ్రామ సిపిఐ కార్యదర్శి మీసాల సన్యాసి, ముత్తె శంకర్, ఎడ్ల బాపు, బానక్క, ఉట్నూర్ అంకేష్, తాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే కేయూ 23వ స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్ (ఛాన్సెలర్) జిష్ణు దేవ్ వర్మ**

**ప్రతిష్టత్మాకంగా ఏర్పాట్లను పూర్తి చేసిన కేయూ పాలనాధికారులు.**

**స్నాతకోత్సవ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్.**

**స్నాతకోత్సవానికి విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు.**

**కేయూ ఆడిటోరియాన్ని తమ ఆధీనంలోనికి తీసుకున్న పోలీస్ శాఖ.**

**కేయూ ప్రతిష్టకు ప్రత్యేకగా నిలువబోతున్న కేయూ స్నాతకోత్సవం.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:–**

నేడు జరగబోయే కేయూ 23వ స్నాతపూర్వ వేడుకకు కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియం సుందరమైన అంగులతో రూపుదిద్దుకున్న విధానం కాకతీయ విశ్వవిద్యాలయ ప్రతిష్టను ప్రతిబింబింపజేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరవుతుండగా శాంతిభద్రతల విషయంలో ఎలాంటి స్వల్ప ఆటంకాలు సృష్టించబడకుండా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కేయూ ఆడిటోరియం పరిరక్షణను, శాంతి భద్రతల రక్షణను పోలీస్ శాఖ ఆధీనంలోకి తీసుకొని హన్మమకొండ ఏసిపి నరసింహారావు కేయూసీ బాలమిత్ర పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ రవికుమార్,పోలీస్ కమిషనరేట్ నిఘా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. వారం రోజులపాటు నాతకోత్సవ కమిటీ అధికారులు అధికారికంగా నిర్వహించిన పనులలో పూర్తిగా నిమగ్నమై ఆయా అధికారులకు అప్పగించిన పనులలో పూర్తి న్యాయం చేసారు. స్నాతకోత్సవం అంటేనే దేశస్థాయి కార్యక్రమానికి నాందిగా నిలవబోతున్నందున కేయూ అధికారులు నేడు జరుపబోతున్న స్నాతకోత్సవాన్ని విజయవంతంగా ముగించుటకు తగిన ఏర్పాట్లను పూర్తిచేయుటలో అహర్నిశలు కృషి చేశారు. స్నాతకోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి విద్యార్థి సంఘాల ఐక్యవేదికతో పాటు అన్ని విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అధ్యాపక సంఘాలు పూర్తి మద్దతును తెలుపుతూ వాళ్ల వంతు సహకారం తప్పకుండా ఉంటుందని ప్రత్యేక ప్రకటనలతో తెలియజేయడంలో స్నాతకోత్సవ కార్యక్రమం విజయానికి బలం చేకూర్చే విధంగా ఉంది. కార్యక్రమంలోని ప్రధాన అంశాలు మొదటగా గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు 564 విద్యార్థులకు గాను 2015- 2016 సంవత్సరం నుండి 2020–2021 వరకు ఆరు సంవత్సరాల గాను 564 గోల్డ్ మెడల్స్ విద్యార్థులు అందుకోబోతున్నారు. కేయూలో పరిశోధక విద్యార్థులు పీహెచ్డీ పట్టాలు సాధించిన కాలపరిది 2020 సంవత్సరం నుండి 2025 వరకు 579 డాక్టరేట్ పట్టాలు సాధించారు. ముఖ్య అతిథి గౌరవ అతిదుల చేతుల మీదుగా ఒక వర్గం విద్యార్థులు గోల్డ్ మెడల్స్ అందుకోబోతుండగా. అదే తరహాలో పరిశోధక డాక్టరేట్ పట్టాలు పొందిన విద్యార్థులు డాక్టర్ పట్టాలను అనుకోబోతున్నారు కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా ప్రమాణాలు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థుల ప్రతిభను బట్టి వెలుగులోకి వస్తుండగా వివిధ అంశాల మీద పరిశోధనలు కొనసాగించిన పరిశోధక విద్యార్థులు డాక్టరేట్లు సాధించడంలో కేయూ పరిశోధన ప్రమాణాలు విలువలతో కూడుకున్నవని స్నాతకోత్సవ రూపంలో సమాజం ముందు సగౌరవాన్ని నిలుపబోతున్నాయి. ఒకవైపు ప్రధాన సమస్యలుగా పేరు పోయిన ఒక్కొక్క సమస్య పట్ల లోతైన అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను కనబరుస్తూ కేయూ ఉన్నతాధికారులు స్నాతకోత్సవం లాంటి కార్యక్రమాలు తలపెట్టడంలో విశ్వవిద్యాల కీర్తి ప్రతిష్టలు సమాజానికి తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశం దాగి ఉంది. ఉన్నత విద్యలో ప్రతిభను కనబరిచిన విద్యార్థి పరిశోధకులను గౌరవించుకోవడం విశ్వవిద్యాలయం బాధ్యత తలపిస్తూ ఈ ప్రత్యేక సందర్భంలో స్నాతకోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించుటకు కేయూలోని అన్ని వర్గాలు పూర్తిగా సహకరించాలని వీసి రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్, ప్రత్యేకంగా కోరారు.




# గొప్ప స్ఫూర్తి ప్రదాత బాబు జగజీవన్ రామ్

**కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గొప్ప స్పూర్తి ప్రదాత బాబు జగజీవన్ రామ్ అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు అద్యక్షతన, బాబు జగజీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా, ఆడిటోరియం ప్రక్కన ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు, నేటి యువత అయన ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు, అయన జీవితం ఒక స్పూర్తి దాయకం అన్నారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, ఆచార్య టి. మనోహర్, ఆచార్య జి. హనుమంతు తో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేయూ స్నాతకోత్సవం విజయవంతం చేయాలి

**కెయు బిఆర్ఎస్వి పిలుపు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీలో సోమవారం జరుగనున్న 23వ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి పిలుపునిచ్చింది. యూనివర్సిటీ ఇంచార్జి డా. జెట్టి రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర సీనియర్ నాయకులు కత్తెరపల్లి దామోదర్, డా పాలమాకుల కొమురయ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతున్న యూనివర్సిటీ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.. విద్యార్థి నాయకులుగా మేము హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్వి సమన్వయకులు డా అరూరి రంజిత్, కందికొండ తిరుపతి, రమేష్, కే. సురేష్ వినేయ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భద్రకాళీ ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ

**వరంగల్ జై భీమ్ న్యూస్**

ప్రతినెల అనాధలకు, వృద్ధులకు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ తలసేమియా బాధితులకోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారు ఏకాదశి పర్వదిన సందర్భంగా భద్రకాళీ అమ్మవారి ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళీ దేవాలయం చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ఈఓ శేషు భారతి, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు గుజ్జారి శ్రీధర్ బాబు, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాగవెళ్ళి సరిత నరేంద్ర , డైరెక్టర్స్ మెజిషియన్ కళ్యాణ్, సవరం రంజిత ప్రధాన కార్యదర్శి అనిశెట్టి వెంకటేష్, ఆర్గనైజర్ నాగవెళ్ళి సాయిసిద్దాంత్, సభ్యులు ఆరెపల్లిభిక్షపతి, దొంతభక్తుల రమేష్, ఆశ్రిత, శైలజ,దీపు, రాజు, సందీప్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



